

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 111 ఎడిటర్ : జి.రాజేష్ శనివారం 18 జులై 2026 పేజీలు : 6 వెల రూ. 4.00





# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి

- రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం
- కూటమి వచ్చాక రుణాల రీ- షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా
- నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రుణ వితరణ కార్యక్రమంతో వ్యాపారవేత్తలుగా సామాన్యులు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి నిర్మాలాసీతారామన్ సహకారం
- కూటమి వచ్చాక రుణాల రీ- షెడ్యూల్‌తో రూ.1538 కోట్లు ఆదా
- నరసరావుపేట రుణ వితరణ మేళాలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వివిధ వర్గాలకు రూ.3,216 కోట్లు పంపిణీ చేసిన సీఎం, కేంద్ర మంత్రి

మిగతా 2లో

నరసరావుపేట, ఐఎన్‌బిటైమ్స్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకే వెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవే రడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీ-షెడ్యూలు చేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు



మిగతా 2లో



## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన వైసిపి

- మోడీ ఆశిస్సులు, నిర్మలా సీతారామన్ సహకారంతో గట్టెక్కాం
- బ్యాంకుల క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్

## ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొవాలి



- ఎల్‌నినో ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- రైతులు, ఉద్యాన రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ప్రతి జిల్లాలో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను పటిష్ఠంగా అమలు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్
- రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్

2లో



## దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర

- దక్షిణ భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం
- మంగళగిరికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం
- మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- ప్రధాని చేతులమీదుగా ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్ వర్చువల్ గా ప్రారంభం

2లో

## ఉద్యోగులు పెన్షనర్లకు శుభవార్త

- నగదురహిత వైద్య సేవలకు శ్రీకారం
- ఇచ్చిన హామీ మేరకం పథకం ప్రారంభం
- పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు,

2లో



## అంగన్‌వాడీలకు శుభవార్త



- తల్లికి వందనం పథకం వర్తింపు
- టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలకు ఈ పథకాన్ని అమలు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం
- అర్బన్, రూరల్ అంగన్‌వాడీ సిబ్బంది అందరికీ ఈ పథకం అమలు

2 లో

# దశాబ్దాల నిరీక్షణకు తెర



- ఏపీ వక్ఫ్ బోర్డు చరిత్రలో సువర్ణ అధ్యాయం
- ఏపీకి చెందిన వేలాది కీలక వక్ఫ్ రికార్డులు స్వాధీనం.
- ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్
- ఏపీ కు రావాల్సిన 55 కోట్ల రూపాయల బకాయిలు కూడా త్వరలో విడుదల.
- పట్టుదల, నిరంతర అనుసరణతో సాధించాం

-ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

మిగతా 2లో

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్ర విభజన అనంతరం దాదాపు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు రికార్డుల సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. ఎన్నో సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 79 బండిళ్లలోని 3,503 ఫైళ్లు, 4,050 సర్వే కమిషనర్ నివేదికలు, రెండు అధికారిక గెజెట్ సంపుటాలు మరియు ఇతర అత్యంత విలువైన చారిత్రాత్మక రికార్డులను



## పారదర్శకతంగా అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండి

- ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడినా కఠిన చర్యలు
- కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలకు వర్క్ ఫోర్స్ సిద్ధంచేయాలి
- ఐటిఐలను పరిశ్రమలతో అనుసంధానించి స్కిల్ గ్యాప్ భర్తీచేయండి
- మంత్రి లోకేష్ సమీక్ష

# హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం**
**చెప్పిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశాం**
**వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారు**
**త్వరలో వెలిగొండ నుంచి నీళ్లు అందిస్తాం**
**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



మార్కాపురం / త్రిపురాంతకం, జూలై 17 :
హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం త్రిపురాంతకంలోని శ్రీ బాలత్రిపుర సుందరిదేవి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి డా. స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తో కలిసి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆలయ కమిటీ సభ్యుల చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...వైసీపీ హయాంలో హిందూ దేవాలయాల్ని నిర్లక్ష్యం చేశారన్నారు. కాసుల కక్కుర్తితో తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తామన్నారు. గత



ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశారన్నారు. నాడు జగన్ వెలిగొండ పూర్తిగా కాకుండానే జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వెలిగొండ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో వెలిగొండ నుంచి నీళ్లు అందించి ఈ ప్రాంతాన్ని అంతా సస్యశ్యామలం చేస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు.



## వి. అన్నవరం గ్రామంలో ప్రజా దర్బార్ ప్రజల సమస్యలపై నేరుగా స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య







ఐ ఎన్ బి టైమ్స్ వీరులపాడు జూలై 17:
కూటమి పాలనలో ప్రజల వద్దకే అధికారులు -- ప్రతి వినతికి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని అధికారులకు ఆదేశం
వీరులపాడు మండలం వి. అన్నవరం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొని గ్రామ ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే చర్చించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు గ్రామాలకు వచ్చి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులో పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని, ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.
ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ , వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జైల్లో చిగురించిన ప్రేమ: జీవిత ఖైదీల పెళ్లికి రాజస్థాన్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్!




జోధ్‌పూర్:రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ ఓపెన్ జైలు (మాండోర్ ఓపెన్ ఎయిర్ క్యాంపు) ఒక అరుదైన ప్రేమకథకు, అంతకంటే అరుదైన కోర్టు తీర్పునకు వేదికైంది. యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీలు ప్రేమించుకోగా, రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు (ఆర్టికల్ 21) కింద వారి వివాహానికి రాజస్థాన్ హైకోర్టు అనుమతి ఇచ్చింది.
కేసు వివరాల్లోకి వెళ్తే...
నాగౌర్ జిల్లాకు చెందిన మూలారామ్ 2017 నుంచి ఒక హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్నాడు. అలాగే జోధ్‌పూర్‌కు చెందిన సీమా ఘుడ్సే అనే మహిళ, ఇష్టం లేని పెళ్లి కారణంగా భర్తను హతమార్చిన కేసులో 2019లో దోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తోంది. ఓపెన్ జైలు నిబంధనల ప్రకారం ఖైదీలకు కల్పించే ఉపాధి పనుల్లో భాగంగా, వీరిద్దరూ పొలాల్లో పనిచేస్తున్న సమయంలో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో, జీవితాంతం కలిసి నడవాలని నిర్ణయించుకున్న ఈ జంట వివాహ అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయించింది.

ఆర్టికల్ 21 కింద వ్యక్తిగత స్వేచ్ఛ: హైకోర్టు
ఈ వినూత్న పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తులు జస్టిస్ డా. పుష్పేంద్ర సింగ్ భాటి, జస్టిస్ ప్రవీర్ భట్నాగర్‌ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.
??"ఇద్దరు వ్యక్తులు తమ స్వేచ్ఛా సంకల్పంతో వివాహం చేసుకోవడం అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులో భాగమే."
అని స్పష్టం చేస్తూ న్యాయస్థానం వీరి వివాహానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
కఠిన నిబంధనల నడుమ వివాహం
హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నెల లిలిజూలై 22నలి కఠినమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వీరి వివాహ వేడుక జరగనుంది. ఈ పెళ్లికి కోర్టు కొన్ని షరతులను విధించింది:లి
వివాహ వేడుకకు ఇరు కుటుంబాల నుంచి గరిష్ఠంగా 21 మంది సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది.
పెళ్లికి అయ్యే ఖర్చులన్నింటినీ ఖైదీల కుటుంబాలే భరించాల్సి ఉంటుంది.
శిక్ష అనుభవిస్తూనే, చట్టపరమైన అనుమతితో ఒకటవుతున్న ఈ జీవిత ఖైదీల ఉదంతం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది

## కొల్లేరులో కాలుష్యంపై సుప్రీంకోర్టు కమిటీ ఆగ్రహం

ఏలూరు,జులై17: కొల్లేరులో కాలుష్యం పెరగడంపై సుప్రీంకోర్టు కమిటీ ఆగ్రహం వ్యక్తంచేసింది. కొల్లేరు లేక్ ప్రొటెక్షన్ కేసులో కలెక్టర్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. అక్రమ చేపల చెరువుల ధ్వంసానికి అటవీశాఖకు సహకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని, కూల్చివేతలకు అడ్డు తగులుతున్నారని అటవీ పర్యావరణశాఖ.. కమిటీకి ఫిర్యాదు చేసింది. తక్షణమే రంగంలోకి దిగాలని ఏలూరు జిల్లా కలెక్టర్‌ను ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ ఆదేశించింది. మరోవైపు పక్షుల మనుగడ ప్రమాదంలో పడటంపై పిటిషనర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీంతో కొల్లేరు సరస్సు కలుషితంపై సమగ్ర వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని కమిటీ ఆదేశించింది. అక్రమ చెరువులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంపై కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కూల్చివేతల పురోగతితో పాటు కాలుష్య నివారణ చర్యలపై నివేదిక సమర్పించాలని పేర్కొంది.

## భూదాన్ భూముల లబ్ధిదారులకు న్యాయం చేయాలని బండి రమేష్ ను కోరిన బాధితులు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 17
దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి అభ్యర్థించారు. శుక్రవారం మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు, పలువురు స్థానిక రాజకీయ నాయకులు ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరేషన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు. మీరు కల్పించుకొని న్యాయం చేయాలి రమేష్ కి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు.
బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్ , వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,ఖలీమ్ ఖాన్,ఫాల్గుణ రావు, చందద్రావు,వాసు, నారాయణ, ఆంజనేయులు, రఘువీర్,మల్లికార్జున్,వాణి, కనకమ్మ వజ్రం , భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వసంత్ నగర్ లోఎస్ఐ ఆర్ పై కాంగ్రెస్ పార్టీ విస్తృత అవగాహన కార్యక్రమం

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 17
శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆదేశాల మేరకు, కేపీహెచ్‌బీ వసంతనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఎస్‌ఐఆర్ (రా×=) కార్యక్రమంలో భాగంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన ఎస్‌ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను బీఎల్‌వోలతో కలిసి సందర్శించి, ప్రజలకు ఎస్‌ఐఆర్ దరఖాస్తు ఫారాలను అందజేయడంతో పాటు వాటిని ఎలా పూరించాలో



వివరించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, అవసరమైన సూచనలు మరియు సలహాలను అందించారు. అలాగే రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం సెలవు దినాలు కావడంతో ఎక్కువ మంది ప్రజలు అందుబాటులో ఉంటారని భావించి, ప్రతి కాలనీలోని కమ్యూనిటీ హాళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎస్‌ఐఆర్ ఫారాన్ని పూరించి సమర్పించి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మందలపు సాయిబాబు చౌదరి తో పాటు వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారి బాబు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాజా నవీన్, రాము, రత్నాకర్ బాబు, భీమేశ్వర్ చౌదరి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, సురేష్, చిలుకూరి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందున్న మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ కు ఓసి సంఘం ఘన సత్కరించింది



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి,జూలై 17
మూసాపేట సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వై. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ మున్సిపల్ సేవలను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా మరింత సమర్థవంతంగా సేవలందిస్తామని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఓసి సంఘం నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటీటీలోకి వచ్చేసిన మా ఇంటి బంగారం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించి, నిర్మించిన సూపర్‌హిట్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో భారీ విజయాన్ని నమోదు చేసి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్న ఈ చిత్రం, తాజాగా ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన 'మా ఇంటి బంగారం' కేవలం 28 రోజులకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి రావడం విశేషం. స్టార్ హీరోల సినిమాలకే త్వరగా ఓటీటీ రిలీజ్ లభించే పరిస్థితుల్లో, మహిళా ప్రధాన కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం అదే స్థాయిలో ప్రేక్షకాదరణ పొందడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రానికి రాజ్ నిడిమోరు స్క్రీన్‌ప్లే అందించారు. భావోద్వేగాలు, యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను సమపాళ్లలో మేళవించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి మహిళా ప్రధాన తెలుగు చిత్రాల్లో కొత్త రికార్డు సృష్టించింది.

## సమంతకు సర్‌ప్రైజ్ సీమంతం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంలో హ్యాపీ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేస్తుంది. ఇటీవల సమంత తన భర్త, దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఓ సన్నిహిత కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యారు. పెళ్లి వేడుకకు వెళ్లిన ఈ జంటకు అక్కడ స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారు. సమంత గర్భిణిగా ఉండటంతో ఎలాంటి హడావిడి లేకుండా అక్కడే చిన్నపాటి సీమంతం వేడుక నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో సమంతకు కొత్త దుస్తులు అందించి, స్వీట్లు తినిపించి ఆశీర్వదించారు. ఈ సర్‌ప్రైజ్‌ను అస్సలు ఊహించని సమంత ఒక్కసారిగా ఎమోషనల్ అయి స్నేహితుల ప్రేమాభిమానాలకు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాజ్ నిడిమోరు కూడా ఈ ప్రత్యేక క్షణాలను ఎంతో ఆస్వాదించినట్లు సమాచారం. ఈ వేడుకలో సమంత, రాజ్ నిడిమోరు ఒకే రంగు మెరూన్ సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతున్న సమంత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపిన ఆప్యాయ క్షణాలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సమంత జీవితంలో ఇది మరపురాని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## డిఫరెంట్ కాన్సెప్ట్ కథ..
## ఓ ...సుకుమారి




ఈ వారం ప్రేక్షకులకు వినోదం పంచడానికి వచ్చిన చిత్రం 'ఓ..! సుకుమారి'. కథా బలమున్న సినిమాలతో ప్రయా ణం చేసే తిరువీర్ కథానాయ కుడు కాగా.. ప్రముఖ కథానాయిక ఐశ్వర్య రాజేశ్ ఆయనతో జోడీ కట్టడం, ప్రచార చిత్రాలూ, సినిమాలోని కాన్సెప్ట్ ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించిన అంశాలు. యాదగిరి అలియాస్ యాది (తిరువీర్) పెళ్లికి సిద్ధమవుతాడు. పక్క ఊరిలోని ఓ అమ్మాయిని చూడటానికి వెళ్లి దామిని (ఐశ్వర్య రాజేశ్)పై మనసు పడతాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ ఊళ్లో కూడా ఎలాగైనా దామినికి పెళ్లి చేసి సాగనంపాలనేది గ్రామస్తుల ప్లాన్. దానికి కారణం ఆమెకొక విచిత్రమైన సమస్య ఉండటమే. ఆమెను ముట్టుకోగానే షాక్ కొడుతుంది. ఆ సమస్య వల్ల ఊళ్లో వాళ్లు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. అందుకే యాది ఇష్టపడటమే ఆలస్యం... ఆ ఊరంతా కలిసి దామిని పెళ్లిని ఘనంగా చేసి సాగనంపుతుంది. అసలు చిక్కులు ఆ తర్వాతే మొదలవుతాయి.



## కియారాపై ట్రోల్స్... బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం




గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'టాక్సిక్ లోని 'తబాహి' వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియారాను విమర్శించడంపై 'టాక్సిక్'లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యశ్ అద్భుతంగా కనిపించాడంటూ కామెంట్ సెక్షన్‌లో ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. 'పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా' అని మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగుతోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రలను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని' అని అన్నారు.

--------

## ప్రెగ్నెన్సీతోనే రాకా షూట్‌లో దీపికా పదుకొణె

బాలీవుడ్ కథానాయిక దీపికా పదుకొణె



వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటున్నారు. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వస్తున్న 'రాకా'లో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా కోసం ప్రెగ్నెన్సీతోనే ఆమె కఠినమైన యాక్షన్ సన్నివేశాలు షూట్ చేశారని సమాచారం. గతంలో 'ఎనిమిది గంటల పని' నిబంధన తెరపైకి తీసుకొచ్చిన దీపికా.. 'రాకా' కోసం మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందే, 'రాకా'లో తన షూటింగ్‌ను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అటు షూటింగ్‌లో పాల్గొంటూనే తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుంటున్నారు. దీపిక లైఫ్‌ని ఇలా బ్యాలెన్స్ చేస్తుండడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం 2027లో విడుదల కానుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిస్తున్నారు. అల్లు అర్జున్‌తో దీపికా పదుకొణె తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.--

## భార్యా బిడ్డల కోసం రాజు చేసే సాహసం




ది ఒడిస్సీ..మన పురాణ గాథలకు దగ్గరి కథ వైవిధ్యమైన కథలతో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించే దర్శకుల్లో క్రిస్టఫర్ నోలన్ ఒకరు. ఇప్పటివరకూ తీసిన సినిమాలకు భిన్నంగా గ్రీకు మైథాలజీని కథగా ఎంచుకుని రూపొందించిన తాజా చిత్రం 'ది ఒడిస్సీ'. తన తెలివితేటలతో ట్రాయ్ రాజ్యాన్ని ఓడిస్తాడు ఒడిస్సియస్ (మాట్ డామన్). దాదాపు పదేళ్లుగా సాగుతున్న ట్రోజన్ యుద్ధానికి ముగింపు పలుకుతాడు. అనంతరం సైన్యంతో కలిసి తన రాజ్యం ఇథాకాకు సముద్రమార్గం ద్వారా పయనమవుతాడు. అతడి రాక కోసం భార్య పెనెలోప్ (అన్నీ హాథవే), కొడుకు టెలిమాకస్ (టామ్ హాలెండ్) ఎదురు చూస్తుంటారు. ఒడిస్సియస్ ఎప్పటికీ రాడని, తనని వివాహం చేసుకోవాలని పెనెలోప్‌ను ఆంటినస్ (రాబర్ట్ పాటిన్సన్) ఒత్తిడి చేస్తూ ఉంటాడు. తన శక్తియుక్తులతో ఆమెను వశం చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. పదిరోజుల్లో ఇథికాకు చేరుకోవాల్సిన ఒడిస్సియస్‌కు సముద్ర ప్రయాణంలో ఎలాంటి ఆపదలు వచ్చాయి? ఈ క్రమంలో ఎవరెవరిని ఎదుర్కొన్నాడు? గ్రీకు దేవతలు అతనిపై ఎందుకు కోపం చూపించారు? భార్య, బిడ్డలను కలుసుకోవడానికి ఒడిస్సియస్‌కు పదేళ్లు ఎందుకు పట్టింది? చివరకు కలిశాడా? లేదా అన్నది కథ.

ఇతిహాస, పురాణగాథలు ఎన్నో మన ప్రేక్షకులకు సుపరిచితం. గ్రీకు పురాణగాథ 'ది ఒడిస్సీ' కూడా అలాంటిదే. యుద్ధ విజయానంతరం భార్యా బిడ్డలను కలుసుకునేందుకు తన రాజ్యానికి పయనమైన ఒక రాజు చేసే సంక్లిష్ట ప్రయాణమే ఈ కథ. ఈ సినిమా చూస్తున్నప్పుడు చాలా సన్నివేశాలకు మూలం మన పురాణగాథల్లోనూ కనిపిస్తుంది. కథను ఆద్యంతం అత్యంత నాటకీయ కోణం నుంచి ఆవిష్కరించడంతో మనం కూడా ఒడిస్సియస్‌తో కలిసి ప్రయాణం చేసి, అతడి ప్రతి భావోద్వేగాన్ని అనుభవిస్తాం. రాజు లేని ఇథాకా రాజ్య పరిస్థితిని, రాణి కోసం రాబందుల్లా వేచి చూస్తున్న మనుషులను పరిచయం చేస్తూ కథను మొదలు పెట్టాడు దర్శకుడు. మరోవైపు వయసు పైబడిన ఒడిస్సియస్ ఒక ద్వీపంలో కలిప్సో (ఛార్లైజ్ థెరాన్)తో కలిసి ఉంటూ తన గతాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటాడు. ఇలా రెండు వేర్వేరు వృత్తాంతాలను తెరపై చూపిస్తూ సముద్ర ప్రయాణాన్ని నోలన్ ఆవిష్కరించాడు.